9న కిడ్నీ, జాయింట్ పెయిన్స్ వ్యాధి గ్రస్తులకు ఉచిత వైద్య శిబిరం




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించింది..




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 37 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 06 ఫిబ్రవరి 2025



## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

● పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ

**ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):** అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ వివరాలు 2లో

## హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

- 12 వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం

# ఢిల్లీ ఎన్నికల్లో ఓటేసిన ప్రముఖులు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీ లో శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవ్వగా,తొలి గంటల్లోనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.సాయంత్రం 6 గంటల వరకు జరగనున్న ఓటింగ్ లో 1.56 కోట్లమందికి పైగా ఢిల్లీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ,భాజపా,కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోతూ నెలకొంది.ఓటింగ్ నేపథ్యంలో ఎలాంటి ఆవాంచియా ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.30వేళ మంది పోలీసులు,230 కంపెనీల పారామిలిటరీ బలగాలను మోహరించారు.

**ఓటుహక్కు వినియోగించుకున్న ప్రముఖులు వీరే** దేశ ప్రథమ పౌరులు ద్రౌపది ముర్ము రాష్ట్రపతి ఎస్టేట్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.కాంగ్రెస్ ఎంపీ, లోకసభలోప్రతిపక్ష నేత రాహుల్గాంధీ నిర్మాణ్ భవన్ లో ఓటు వేశారు.–విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్,ఆయన సతీమణి తుగ్లక్ క్రెసెంట్లోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.–కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి,ఆయన సతీమణి లక్ష్మి పూరి,ఇతర కుటుంబసభ్యులు ఆనంద్ నికేతన్ లో ఓటు వేశారు.–దివంగత నేత సుష్మాస్వరాజ్ కుమార్తె,భాజపా ఎంపీ బాన్సురి స్వరాజ్ జనపథ్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్విపేది,నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే.త్రిపాఠి కే కామ్రాజ్ లేన్ లో ఓటు వేశారు.–ఆఫ్ సీనియర్ నేత మనీష్ సిసోదియా,తన సతీమణి సీమాతో కలిసి న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఢిల్లీ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా రాజ్ నివాస్ మార్గ్ లో,ముఖ్యమంత్రి అతిశీ కాల్కాజి లో ఓటు వేశారు.



## గొంగడి త్రిషకు సిఎం అభినందనలు

● కోటి రూపాయాల నజరానా ప్రకటన

**హైదరాబాద్,ఫిబ్రవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):** క్రికెటర్ గొంగడి త్రిషన్ సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. అలాగే ఆమెకు కోటి రూ.ల నజరానా ప్రకటించారు. తెలంగాణలో క్రీడాకారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో రాణించిన క్రికెటర్ గొంగడి త్రిష బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. త్రిషను అభినందించి, శాలువాతో సీఎం సత్కరించారు. ఆమెకు రూ.కోటి నజరానా ప్రకటించారు. భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# బిసి కులగణన సర్వే తప్పుల తడక

- పార్లమెంట్ వేదికగా అబద్దాలు చెప్పిన రాహుల్
- అందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలి
- రాహుల్‌కు లేఖ రాసిన కెటిఆర్..

**హైదరాబాద్,ఫిబ్రవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి



వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట వివరాలు 2లో

# కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

- కులగణన జరగకుండా కుట్రల ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు
- కులగణన సర్వే చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు
- కులగణనకు సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు
- దేశం యావత్తూ తెలంగాణ వైపు చూస్తోందన్న భట్టి



**హైదరాబాద్,ఫిబ్రవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):** కులగణన సర్వే విజయవం తంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం తో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. వివరాలు 2లో

# రాష్ట్రపతి ముర్ముపై సోనియా గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు

● ప్రివిలేజ్ నోటీసులిచ్చిన బీజేపీ ఎంపీలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):** బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి.. అధికార, విపక్షపార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. అయితే.. పార్లమెంట్ బడ్జెట్ 2025 సమావేశాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం తర్వాత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.. ఈ వ్యాఖ్యలపై జాతీయ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. బీజేపీ సహా ఎన్డీఏ పార్టీలు సోనియా గాంధీని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై 21 మంది బిజెపి వివరాలు 2లో

# పార్టీ గీత దాటితే చర్యలు తప్పవు

- నిరసన స్వరాలకు పిసిసి చీఫ్ హెచ్చరిక



**హైదరాబాద్,ఫిబ్రవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్‌లో ఎంతటి వారైనా పార్టీ నియమాలకు కట్టుబడి ఉండాల్సిందేనని, పార్టీ నియమాలు పాటించని వారిపై చర్యలు ఉంటాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. గీతదాటితే ఉపేక్షించబోమని అన్నారు. పార్టీ నియమాలు అందరికీ ఒక్కటేనని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు 2లో

# మళ్లీ స్పీడ్ పెంచిన హైడ్రా

- ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద ప్రహరీల కూల్చివేత

# హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించండి
- 15 ఏళ్లపాటు కంట్రాక్టర్లే మెయింటెన్ చేసేలా ఒప్పందం
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి



PCW తెలుగు దినపత్రిక

గురువారం 06 ఫిబ్రవరి 2025

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మికంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు.ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

## పార్టీ గీత దాటితే చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. పీసీసీ కమిటీలో 50–60 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉంటారని తెలిపారు. మెజార్టీలుగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా న్యాయం జరగటం లేదన్నారు.'కులగణన సర్వే కోసం బీసీ సంఘాలు చాలా ఏళ్లు ఎదురుచూశాయి. గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించాలి. భవిష్యత్‌లో జరిగే జనాభా గణనలోనూ కులగణన అంశాన్ని చేర్చాలి. కేంద్రం చేసే జనగణనలో కులగణన కూడా చేస్తానని భాజపా చెప్పాలి. రాష్ట్రంలో 3.66 శాతం మంది మాత్రమే సర్వేలో పాల్గొనలేదు. వివరాలు ఇవ్వనివారు హైదరాబాద్‌లోనే ఎక్కువగా ఉన్నారు. ఇప్పటి వరకు ఏ రాష్ట్రమూ చేయని ప్రయత్నం తెలంగాణ ప్రభుత్వం చేసింది. చేసిన వారిని అభినందించాల్సింది పోయి దుష్ప్రచారం చేస్తున్నారు' అని మండిపడ్డారు.

## హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించండి
- 15 ఏళ్లపాటు కంట్రాక్టర్లే మెయింటెన్ చేసేలా ఒప్పందం
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలో హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియమ, నిబంధనలకు అనుగుణంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో హ్యామ్ రోడ్లపై ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. మండలం నుంచి జిల్లా కేంద్రానికి మిస్సింగ్ లింక్ రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానికి మిస్సింగ్ లింక్ రోడ్ల, అప్ గ్రేడేషన్ వంటి మూడు విభాగాలుగా నిర్మాణం చేపట్టాలన్నారు. హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించి, డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంచిగా ఉన్న రోడ్లను హ్యామ్ లోకి తీసుకువస్తే కన్‌స్టలెంట్లే బాగుపడుతరు కాబట్టి, అధికారులు హ్యామ్ రోడ్లను గుర్తించే క్రమంలో.. అత్యంత దారుణంగా ఉండి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు.అటవీ అనుమతులతో మట్టిరోడ్లుగా ఉన్న రహదారులను భవిష్యత్తులో బీటీగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో ఎక్కడా రాజీలేదని.. నాణ్యతలేని పనులు చేస్తే వెంటనే పనులను రద్దు చేస్తామని కోమటిరెడ్డి హెచ్చరించారు. హ్యామ్ రోడ్ల నిర్మాణాలకు సమయం కావాలని అడిగిన కన్‌స్టలెంట్ల అభిప్రాయాలను తోసిపుచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. సంవత్సరం సమయం తీసుకుంటే ప్రమాదాల్లో చనిపోతే ఏవరు బాధ్యత వహిస్తారని మంత్రి నిలదీసారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయలను తీసుకోని ఎస్.ఈ., ఈఈ తో పాటు ఇతర అధికారులను కలుపుకొని హ్యామ్ రోడ్ల ను ఎంపిక చేసే పక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు, దశాబ్ద కాలంగా మరమ్మత్తులకు నోచుకోని రహదారులను తక్షణమే ఎస్టిమేట్స్ సిద్ధం చేసి షార్ట్ టెండర్స్ పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. ఇప్పటి వరకు 82 నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు గుర్తించిన 1690.26 కిలోమీటర్ల రోడ్ల రిపేర్ల పనులను వెంటనే ప్రారంభించేలా టెండర్ పూర్వపక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్వీస్ రూల్స్ పక్రియ పూర్తి చేసి ఇప్పటికే ఏఈఈ లను డీఈఈలుగా ప్రమోషన్లు ఇచ్చామని, ఈ నెలాఖరుకల్లా డీఈఈ, ఈఈ, ఎస్ఈ లకు ప్రమోషన్లు ఇచ్చే విధంగా కసరత్తు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. సమీక్షలో ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, స్పెషల్ సెక్రటరీ శ్రీమతి దాసరి హరిచందన, సీఈ (అడ్మిన్) తిరుమల, సీఈ (స్టేట్ రోడ్స్) మోహన్ నాయక్, వివిధ జిల్లాల ఎస్ఈ లు, ఈఈ లు ఇతర అధికారులు.



## బిసి కులగణన సర్వే తప్పుల తడక

(మొదటి పేజీ తరువాయి)

చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్ట్రాల్లోనూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్థావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశిరచే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు. పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దశాబ్ద కాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయిందని సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తేలిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని రాహుల్‌ని లేఖలో హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మీరిచ్చిన మాటను ఏడాది కాలంలోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో లబ్ది పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్దాలు ప్రచారం చేసి డిక్లరేషన్లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని అన్నారు.

## రాష్ట్రపతి ముర్ముపై సోనియా గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలు పార్లమెంటులో ప్రివిలేజ్ నోటీసు ఇచ్చారు. ఈ సంఘటన తర్వాత, రాష్ట్రపతి గిరిజన వర్గానికి చెందినవారు కాబట్టి ఆమెను కాంగ్రెస్ సహిం చలేకపోతోందన్న ఆరోపణలు వస్తున్నాయి. దేశంలోని అత్యున్నత పదవిలో ఒక సాధారణ, పేదచ గిరిజన మహిళను సహించడంలో, గౌరవించడంలో కాంగ్రెస్ ఉన్నత వర్గాలకు అసౌకర్యంగా ఉందని బిజెపి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు విమర్శిస్తున్నాయి.. అయితే, కాంగ్రెస్ దీనిని బిజెపి కుట్రగా అభివర్ణించింది.వాస్తవానికి బడ్జెట్ సమావేశాలు.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి.. రాష్ట్రపతి ముర్ము ప్రసంగంపై సోనియా గాంధీ మీడియా వేదికగా స్పందిస్తూ..“ రాష్ట్రపతి చివరి నాటికి చాలా అలసిపోయారు.. ఆమె మాట్లాడలేకపోయారు.. పూర్ ఉమెన్” అంటూ పేర్కొన్నార. సోనియా గాంధీ చేసిన ఈ వ్యాఖ్యల తర్వాత గందరగోళం చెలరేగింది.**అవమానకరమైన వ్యాఖ్యలుగా అభివర్ణించిన రాష్ట్రపతి భవన్...** సోనియా గాంధీ ప్రకటన తర్వాత, రాష్ట్రపతి భవన్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది.. సోనియా గాంధీ ఆ వ్యాఖ్యలను అవమానకరమైనదిగా, రాష్ట్రపతి పదవి గౌరవానికి హాని కలిగించేదిగా అభివర్ణించింది సత్యం కంటే గొప్పది ఏదీ లేదని రాష్ట్రపతి భవన్ పేర్కొంది.. రాష్ట్రపతి ఏ సమయంలోనూ అలసిపోయినట్లు కనిపించలేదు. నిజానికి, ఆమె తన ప్రసంగంలో చేసినట్లుగా, అణగారిన వర్గాలు, మహిళలు, రైతుల కోసం మాట్లాడటంలో ఎప్పుడూ అలసిపోమని ఆమె నమ్ముతారు ఈ నాయకులకు హిందీ వంటి భారతీయ భాషల జాతీయాలు, ఉపన్యాసాలు తెలియక పోవచ్చు.. అందువల్ల వారు తప్పుడు అభిప్రాయాన్ని ఏర్పరచుకున్నారని రాష్ట్రపతి కార్యాలయం విశ్వసిస్తోంది. ఏదేమైనా, ఇలాంటి వ్యాఖ్యలు చెడు అభిరుచి గలవి.. దురదృష్టకరం, పూర్తిగా ఆమోద యోగ్యం కానివి.. అంటూ పేర్కొంది.సభలో మాట్లాడిన ప్రధాని మోదీ..కాంగ్రెస్ రాజకుటుంబం రాష్ట్రపతిని అవమానించేలా వ్యవహరించిందని మోడీ అన్నారు. గిరిజనుల గురించి కాంగ్రెస్ ఏమనుకుంటుందో మరోసారి చూపించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పూర్ ఉమెన్ (పేద మహిళ) అని పిలిచి సోనియా గాంధీ గిరిజనులను అవమానించారు.. అంటూ మోదీ పేర్కొన్నారు. గతంలో కూడా నోరు జారిన కాంగ్రెస్ నాయకుడు అధీర్ రంజన్ చౌదరి.జూలై 2024లో.. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపత్ని అంటూ సంబోధించారు. ఆమెను 'రాష్ట్రపత్ని' అని సంబోధించినప్పుడు సభ లోపల, వెలుపల తీవ్ర గందరగోళం చెలరేగింది. ఆ సమయంలో కూడా, ముర్ము గిరిజన సమాజం నుంచి వచ్చారని%ౌ% అందుకే కాంగ్రెస్ ఆమెను ఉద్దేశపూర్వకంగా అవమానిస్తోందని బిజెపి ఆరోపించింది. అధీర్ రంజన్ చౌదరిపై చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేసింది.. అతని ప్రకటన గిరిజన సమాజంలోని అత్యున్నత స్థాయి మహిళను అవమానించిందని పేర్కొంది. అయితే, చౌదరి తన పేలవమైన హిందీని ఉటంకిస్తూ క్షమాపణలు చెప్పారు.. కానీ అతని నేపథ్యం కారణంగా కాంగ్రెస్ ఇలా తరచూ చేస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి

## హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

- 12 వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం

**హైదరాబాద్, 5(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు మరోసారి ఊరట లభించింది. ఈ కేసులో హరీశ్ రావును ఫిబ్రవరి 12 వరకూ అరెస్టు చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును మాజీ మంత్రి ఆశ్రయించారు. క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. గతంలో విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయన్ను అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా వాటిని పొగడిస్తూ ఈనెల 12 వరకూ అరెస్టు చేయవద్దని చెప్పింది. విచారణ సందర్భంగా ఈనెల 12న సీనియర్ లాయర్?తో వాదనలు వినిపిస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడువు కోరారు. కాగా, ఇదే కేసులో అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో వారు నాంపల్లి కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో ఇద్దరూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పది నెలలుగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని కోరారు. వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. రూ.లక్ష పూచీకత్తుతో రెండు షూరిటీలూ సమర్పించాలని ఆదేశించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సైతం సమర్పించాలని చెప్పింది. కేసు దర్యాప్తు కొనసాగుతున్న దృష్ట్యా పోలీసులకు సహక రించాలని, సాక్షులను ప్రభావితం చేయె?ద్దంటూ భుజంగరావు, రాధాకిషన్ రావును హైకోర్టు ఆదేశించింది.



## కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు. సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ పక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు. సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే పక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

## మళ్లీ స్పీడ్‌పెంచిన హైడ్రా

- ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద ప్రహరీల కూల్చివేత



**హైదరాబాద్, 5(పిసిడబ్ల్యూ న్యూస్):**కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. బుధవారం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను తెల్లవారు జామున కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. హైడ్రా అధికారుల తీరుపై న్యాయపోరాటం చేస్తామని బాధితులు ప్రకటించారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తున్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అనంతరం బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు, డ్రైవర్ క్లీనర్‌ను అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులపల్లి (సమర్‌కుంట) చెరువులో మట్టి పోస్తోన్న మరో లారీని పట్టుకున్నారు. వాహనం, డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులకు అప్పగించారు. వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, ఇతర వ్యర్థాలు పోస్తే కేసులు నమోదు చేస్తామని, అన్ని ప్రాంతాల్లో హైడ్రా బృందాల నిఘా ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

# బిసి కుల గణనపై మంత్రివర్గం ఆమోదం తెలపడంతో.. కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**● కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం**

**● బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతన శకం ప్రారంభించింది ● చరిత్రలో లేని విధంగా బీసీలకు చట్ట బద్ధత కల్పించాం ● ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు**



**హనుమకొండ, ఫిబ్రవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఆసెంబ్లీ వేదికగా ప్రవేశపెట్టిన బీసీ కుల గణన పై చట్ట బద్ధత కల్పిస్తూ,ఎస్సీ వర్గీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలియజేయండం పట్ల బుధవారం హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వాహించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షిరాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఫిబ్రవరి 4 వ తేదీ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మర్చిపోలేని ఒక సువర్ణ దినంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,వపొన్నం ప్రభాకర్,ఉత్తమ్ కుమార్ రెడ్డి,మల్లు రవి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించిన అనంతరం నిన్న అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు అని తెలిపారు. కొన్ని పరిటాల నాయకులు అభివృద్ధిని, సంక్షేమాన్ని ఆమోదించగా పోయిన ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని కూడా స్వాగతించక పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే చేసి ఫలితాలను కేవలం తమ రాజకీయ ప్రయోజనాలకు మాత్రమే వాడుకున్నారని మండిపడ్డారు. లిమ్కా బుక్ రికార్డ్ కోసం నివేదికలు పంపిణ గత పాలకులు ప్రజల్లో ఎందుకు పెట్టలేదని,చట్ట బద్ధత ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.బీసీ ల సంఖ్య తగ్గిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.గతంలో కంటే ఓసీల సంఖ్య పెద్దగా మార్పు లేదన్నారు.బి ఆర్ ఎఎస్ హయాంలో 20 శాతం చూపించిన ఓసీ ల లెక్కలు 15 శాతం ఉంది అని ముఖ్యమంత్రి చెప్పారు.కొంతమంది బీసీ నేతలు వ్యక్తిగత కారణాల వల్ల కొన్ని సమావేశాలకు హాజరు కాలేకపోయారు కానీ బీసీ ల లెక్కల పట్ల వారికి ఎటువంటి వ్యతిరేకత లేదని చెప్పారు. ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని చేపట్టడం వల్ల రాజకీయ ఉనికి దెబ్బ తింటుందని కొందరు మూరు?లు తమ అభద్రత భావాన్ని చెప్పలేక ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ,ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఉందని,కాంగ్రెస్ పార్టీ మాత్రమే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని,గతంలో చాలా సంస్కరణలు తీసుకువచ్చిందని మహాత్మాగాంధీ ఉపాధిహామి పథకాన్ని అమలు చేసిందని,పక్షపాతం లేకుండా ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు సమాచార హక్కు చట్టం తెచ్చిందని,రేషన్ కార్డులను అందించనుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏ పథకం అమలు చేసినా కులాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా సామాజిక న్యాయంతో ముందుకు సాగుతుందని తెలిపారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ సైనికులు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఈ రోజు తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు , ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,ఆర్టీఏ నెంబర్ పల్లకొండ సతీష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించింది..

**● మాదిగ మాదిగ ఉపకులాల కలసాకారమైంది ● అసమానతలను సరి చేయడమే వర్గీకరణ ముఖ్య ఉద్దేశం ● వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదు ● షెడ్యూల్ కులాలలో ఉన్న అందరం కూడా అన్నదమ్ములమే ● మాదిగ మాదిగ ఉపకులాల పక్షాన సీఎంకి ప్రత్యేక కృతజ్ఞతలు**







**హనుమకొండ, ఫిబ్రవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):**జనాభా దామాషా ప్రకారం అమలు కావాలని అన్ని వర్గాలకు అందాలని గత 30 సంవత్సరాలుగా సుధీర్ఘ పోరాటం ఫలించిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతోపాటు షెడ్యూల్ కులాలను ఏ.బీ.సీ కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగ ఉపకులాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ.. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగఫలాలు, రిజర్వేషన్లు దండోరా ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలతో పాటు సమాజమంతా కూడా సంఘీభావం తెలిపిందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా అన్ని ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలిపినా కొన్ని న్యాయపరమైన సమస్యల వల్ల వర్గీకరణ కాలేదని వెల్లడించారు. 2024 ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని, ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మశాసనం రాజ్యాంగానికి లోబడి వర్గీకరణ చేపట్టవచ్చని వెల్లడించిందని తెలిపారు. తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి కేబినెట్ సబ్ కమిటీని వేసి, దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ఏకసభ్య కమిషన్ వేశారని అన్నారు. ఏకసభ్య కమిషన్ కేబినెట్ సబ్ కమిటీకి అందజేసిన నివేదికను సబ్ కమిటీ ఆమోదించి నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించడమే కాకుండా ఎస్సీ వర్గీకరణకు పూర్తి మద్దతు తెలిపారని అన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి నిన్న ఫలితం లభించిందని, మాదిగ మాదిగ ఉపకులాల కల సాకారమైందని ఆనందం వ్యక్తం చేశారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదని, షెడ్యూల్ కులాల్లో ఉన్న అందరం కూడా అన్న దమ్ములమేనని స్పష్టం చేశారు. షెడ్యూల్ కులాలలో ఉన్న అసమానతులను సరిచేయడమే వర్గీకరణ యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు. చేవెళ్ల సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే షెడ్యూల్ కులాలకు 18 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించారని కాబట్టి జనాభా ప్రాతిపదికన తక్షణమే షెడ్యూల్ కులాల రిజర్వేషన్లను 15% నుండి 18 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది మాకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఎవరో బిక్ష పెట్టాల్సిన అవసరం మాకు లేదని స్పష్టం చేశారు. మా హక్కును మాత్రమే మేము అడుగుతున్నామని జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచి ఏమాత్రం కాలయాపన లేకుండా తక్షణమే అమలుకు కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాని సమయంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి వర్గీకరణను అమలు చేసే ప్రణాళికను రూపొందించడం సంతోషించదగిన విషయమని తెలిపారు. దేశంలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎవరైతే వెనుకబడి ఉన్నారో, అనేక దశాబ్దాలుగా అణిచివేయబడి ఉన్నారో, గ్రామాలలో అంటరానితనాన్ని అనుభవిస్తున్నారో, అవమానాలు భరిస్తున్నారో వాళ్లందరికీ జీవితంపై భరోసా కల్పించేందుకు రాజ్యాంగంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి సమానత్వాన్ని సాధించే దిశగా రిజర్వేషన్లు పొందుపరచడం జరిగిందని వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు మనందరికీ ఆరాధ్య దైవమని అన్నారు. రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు సంక్రమించడం ద్వారానే ఈరోజు దళితుల జీవితాల్లో వెలుగులను నిండాయని తెలిపారు. 30 ఏళ్ల పాటు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా ఉద్యమానికి నాయకత్వం వహించి అనేక రకాల ఒడిదుడుకులను ఎదుర్కొని వర్గీకరణ సాధించేంతవరకు ఉద్యమానికి నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగ కి అభినందనలు తెలియజేశారు. 30 సంవత్సరాల మా పోరాటానికి, సుప్రీంకోర్టు తీర్పును శిరసావహిస్తూ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల పోరాట ఫలితం 9% రిజర్వేషన్..

**● మాదిగలకు ఇచ్చిన మాట నిలపెట్టుకున్న రేవంత్ రెడ్డి ● హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ**



**హనుమకొండ, ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లో మాదిగల జనాభా నిష్పత్తి ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ చేయాలని అందులో భాగంగా 9% రిజర్వేషన్ అమలు చేస్తున్నట్లు మంగళవారం నిండు శాసన మండలిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరును స్వాగతిస్తున్నామని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ ల వర్గీకరణ కోసం దశాబ్దాల ఉద్యమాలు ఎంతోమంది అమరులయ్యారు ఇది మాదిగ అమరుల విజయం అని అన్నారు. నవంబర్ డిసెంబర్ లో జరిగినటువంటి గ్రూపు-2, గ్రూప్-3, లో ఉద్యోగ నియామకపు పరీక్షలో కూడా ఈ రిజర్వేషన్ అమలు చేయాలనీ కోరారు. సుప్రీంకోర్టు ఏడుగురు గురితో కూడిన తీర్పు వెలువడగానే దేశంలోనే మొట్టమొదటగా నిండు అసెంబ్లీలో కమిటీ వేసి ఎస్సీ వర్గీకరణను చేస్తానన్న నికాస్పైన నేత మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు.



# 9న కిడ్నీ, జాయింట్ పెయిన్స్ వ్యాధి గ్రస్తులకు ఉచిత వైద్య శిబిరం

**● వరంగల్ ఎల్బీనగర్ శిపా క్లినిక్ సెంటర్‌లో**

**● డా. సయ్యద్ మజరుల్లా**

**వరంగల్, ఫిబ్రవరి 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ ఎల్బీనగర్ లొని శిఫా క్లీనిక్ లొ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మరియు అనేక సమస్యల కోసం 9వ ఫిబ్రవరి 2025 కు వరల్డ్ యునాని డే సందర్భంగా ఉచిత శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ సయ్యద్ మజరుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. మేము కిడ్నీ, ఇతర వ్యాధులకు మందులు ఇస్తున్నాము, మాని పరిశ్రమలకు, దీనికి ఎటువంటి సైడ్ ఫెక్ట్ లేదన్నారు . ఔషధం, మేము చాలా సంవత్సరాల నుండి అనేక పేషంట్స్ కు ఇస్తున్నాము అని అన్నారు. ఈ మందు ఉదయం 10 గంటల నుండి 3 మూడు గంటల వరకు ఇవ్వబడుతుందని డాక్టర్ సయ్యద్ మజరుల్లా తెలిపారు. కిడ్నీ కు జాయింట్ పెయిన్స్ కు ఫ్రీగ మెడిసిన్ అందరికి అందుబాటులో ఉంటాయి అని తెలియచేశారు మరియు గత రిపోర్ట్స్ తీసుకొని రావాలని కోరారు.

# చింతపల్లి, కొత్తూరు (సి) గ్రామాలన్ని పాత కురవి మండలంలోనే కొనసాగించాలి

**- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం**





**సీరోలు, ఫిబ్రవరి 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** మండలం మాజీ సర్పంచ్ జెర్రిపోతుల రంగయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ దొంగలి నరసయ్య,భూక్యా విజయ హాతిరామ్, మామిండ్ల వెంకన్న ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్,జిల్లా పరిషత్ సీఈవో, కురవి ఎంపీడీవో లకు కలిసి చింతపల్లి కొత్తూరు.సీ పెద్ద లాలు తండా గ్రామాలను పాత రెవిన్యూలోని కలపాలని, వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా ఎంపిటీసీ గా కురవి మండలంలోనే కొనసాగాలని మూడు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.గత ప్రభుత్వం నేషనల్ హైవే 365 రోడ్ల పై వున్న చింతపల్లి, కొత్తూరు సీ, పెద్ద లాలు తండా గ్రామాలను సీరోల్ మండలంలో కల్పడం వల్లన చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని,రాక పోకలు కూడా ఇబ్బందికరంగా ఉంటుందని గ్రామాల వారిగా పెద్ద ఎత్తున ప్రజలు కురవి మండలంలోని కలపాలని కోరుతున్నారు. దీనిపై వెంటనే అధికారులు స్పందించి చింతపల్లి, కొత్తూరు సి, పెద్దలాల తండా లను పాత కురవి మండలంలోని కలపాలని అధికారులకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీలు, వార్డ్ నెంబర్లు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ సునీతకు ఎండీ సజ్జనార్ ప్రశంసలు

**జగిత్యాల,ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల కొత్త బస్టాండ్ లో విధులు నిర్వర్తిస్తూ కొద్ది రోజుల క్రితం మహిళా ప్రయాణికురాలికి ఆరోగ్యం బాగాలేనందువల్ల ఆమెకు సత్వరం సిపిఆర్ చేసి ఆసుపత్రికి పంపించగా, ఆమె సేవలకు గాని ఆర్టీసి సంస్థ ఎండి శ్రీ సజ్జనార్ హైదారాబాద్ బస్ భవన్ అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్టీసి డిపో ఉద్యోగులు కవిత, STI శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది , బి ఆర్ రావు తదితరులు అభినందనలు తెలియజేసినారు



# ఉపాధ్యాయుడి కుటుంబానికి పిఆర్‌టియు టీఎస్ సంఘం చేయూత



**జగిత్యాల,ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పి ఆర్ టి యు టీ ఎస్ సంఘ క్రియాశీల సభ్యులు లొత్తునుర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పరి గంగయ్య (స్కూల్ అసిస్టెంట్ భౌతికశాస్త్రం) తేదీ 31/01/2025 శుక్రవారం రోజున అనారోగ్యంతో మరణించగా, పి ఆర్ టి యు టీ ఎస్ సంఘ బాధ్యతగా వారి కుటుంబానికి ఈ రోజు ఒక లక్ష రూపాయలు (?1,00,000) చెక్కును అందచేసిన పి ఆర్ టి యుటీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయి నపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి.పాల్గొన్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సంధి శ్రీనివాస్ రెడ్డి, అయిల్నేని రత్నాకర్ రావు, చీటి భూపతి రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నరేందర్. గొల్లపల్లి మండల అధ్యక్షులు రాయి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి దేవేందర్, జగిత్యాల రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి విజయ్ రావు.

# రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత ఐలయ్యకు ఘనంగా సన్మానం



**చిట్యాల, జనవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ప్రజాపక్షం పాత్రికేయుడు అయినటువంటి కట్రేవుల ఐలయ్య కి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగిందని బిజెపి చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ కాట్రేవుల ఐలయ్య జర్నలిజం చేసి జర్నలిజం వృత్తిని ఎంచుకొని గత కొన్ని సంవత్సరాలుగా ఒక సీనియర్ జర్నలిస్టుగా సమాజంలో ఉన్నటువంటి సమస్యలను అవినీతిని వెలికితీస్తూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తూ మండల ప్రజలకు ఒక జర్నలిజం అంటే ఈ విధంగా ఉంటుందని చాటి చెప్పినటువంటి ఐ లన్న కు ఈ అవార్డు రావడం గర్వకారణంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు గజనాల రవీందర్ గుండ సురేష్ శ్రీకాంత్ చింతల రాజేందర్ కేసరపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తాడి చెట్ల నష్ట పరిహారం గౌడ సొసైటీలకే ఇవ్వాలి



**చిట్యాల, జనవరి 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా రోడ్డు నిర్మాణం చేపడుతున్న సందర్భంలో చిట్యాల. టేకుమట్ల. మొగుళ్ళపల్లి.మండలాలలో వేలాది తాటి చెట్లు నేలమట్టం అయిపోతున్న సందర్భంలో శాశ్వత జీవనోపాధి కోల్పోతున్న గౌడన్న లకు ప్రభుత్వం నుంచి అందించే నష్టపరిహారాన్ని ఆయా సొసైటీలకు అందించి గౌడ్ అన్నలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కి మరియు సబ్ కలెక్టర్‌కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, జై గౌడ ఉద్యమ జిల్లా అధ్యక్షులు బొమ్మ శంకర్ గౌడ్, నవాబుపేట గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు అనగాని రాజయ్య గౌడ్, కసగాని రమేష్ గౌడ్‌లు పాల్గొన్నారు



# క్రెసెంట్ స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

- సమతుల్య ఆహారంతో ఆరోగ్య భద్రత: పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ



**పెద్దపల్లి, ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):-** ప్రతి వ్యక్తి సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా వారికి ఆరోగ్య భద్రత ఉంటుందని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ తెలిపారు. పెద్దపల్లి సుభాష్ నగర్ క్రిసెంట్ హై స్కూల్ లో మంగళవారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏసిపి జి.కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తీసుకోవాల్సిన ఆహారం, ఆహార పద్ధతుల గురించి వివరించారు. పాఠశాల సీఈవో తహబిలాల్ సమతుల్య ఆహారం ఇచ్చే బాధ్యత, వారి ఆరోగ్యం పట్ల తల్లిదండ్రుల పాత్ర గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు డిజిటల్ క్లాస్ రూమ్స్ ప్రారంభించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠశాలలో ప్రతి క్లాసులో పూర్తిస్థాయిలో డిజిటల్ క్లాస్ రూమ్స్, టీచర్స్ కి టాబ్స్ అందించి తరగతుల్లో విద్యా బోధన జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమీరుద్దీన్, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లింగ-సమాన సమాజాన్ని సృష్టించాలి

- 'ఎన్జీవో వాయిస్ 4 గర్ల్స్ సంస్థ' ఆధ్వర్యంలో అవగాణ శిబిరం..
- 'బాయ్స్ 4 చేంజ్' క్యాంప్



**బయ్యారం, ఫిబ్రవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):** సుదూర ప్రాంతాల్లో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు,ఉన్నత విద్యను అభ్యసించడానికి,విభిన్న రంగాలలో ఉపాధిని పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను వారికి అందించడం కోసం 'ఎన్జీవో వాయిస్ 4 గర్ల్స్' స్థాపించబడింది.అకడమిక్,నాన్-అకడమిక్ విద్య రెండింటికీ ప్రాధాన్యత నిస్తూ సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తాయి.'వాయిస్ 4 గర్ల్స్' అమ్మాయిలకు, అబ్బాయిలకు ఈ సమాచారం అందిచడం,ఆర్థిక,సామాజిక అసమానతల హాని కరమైన చక్రాలను విచ్ఛిన్నం చేయడంతో సరిపోదని అభిప్రాయపడ్డారు.ఈ ప్రయాణంలో అబ్బాయిలు కూడా నేర్చుకోవలసిన విషయాలు చాల ఉన్నాయని గమనిస్తూ వారికి కూడా ఈ విద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది.యుక్త వయస్సు అనేది వారి జీవితంలో అత్యంత గందర గోళంగా,కష్టతరమైన సమయంలో వారు సవాళ్లను,మార్పులను ఎదుర్కో వటానికి అబ్బాయిలకు క్లిష్టమైన సమాచారం ఉండదు.అందు వల్ల సంవత్సరానికి రెండు సార్లు కార్యాచరణ ఆధారిత విద్యా శిబిరాలను నిర్వహించడం ద్వారా కౌమార దశలో ఉన్న అబ్బాయిలకు కూడా ఈ సమాచారాన్ని అందిస్తుంటుంది.గత దశాబ్దంలో 'వాయిస్ 4 గర్ల్స్' భారత దేశంలో 2,70,000 మంది కౌమార దశకు చేరుకుంది.వాయిస్ 4 గర్ల్స్ ప్రస్తుతం ఆశ్రమ ఉన్నత పాఠశాల (ఇరుసులాపురం) ప్రిన్సిపల్ ధనసరి కోటయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. 62 బాలురు ప్రస్తుతం ఈ శిబిరానికి హాజరువుతున్నారు.బాలుర కోసం 'బాయ్స్ 4 చేంజ్' క్యాంప్ లో మొత్తం రెండు దశలుగా నిర్వహిస్తారు. ప్రస్తుతం మొదటి దశను నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం మొదటి శిబిరాన్ని ఓంకార్ మినియర్ (ఎఫ్సి) ,మనోజ్ కుమార్ (సీసీ),శివ కుమార్ (సీసీ),విశాల్ రమాకాంత్ (సీసీ) ఆధ్వర్యంలో శిబిరం మొదటి దశలో అబ్బాయిలు తమ గురించి,వారి శరీరాలు, పరిసరాలు,ఆరోగ్యకరమైన సంబంధాలు,విద్య,లింగం, హింస మరియు హక్కులు మొదలైన వాటి గురించి నేర్చుకున్నారు. ఇది వారిని నాయకులుగా ఎదగడానికి, మార్పు తెచ్చేవారిగా వీలు కల్పిస్తుంది. లింగ సమానత్వం కోసం వారిని సిద్ధం చేసింది. బాయ్స్ 4 చేంజ్ ప్రోగ్రామ్ యొక్క మొదటి దశలో 10 రోజులలో హక్కులు, బాధ్యతలు,లింగం,లైంగికత,మానసిక ఆరోగ్యం, లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్యం వంటి అంశాలను మరింత లోతుగా పరిశోధించడం ద్వారా ప్రస్తుత పరిజ్ఞానాన్ని రూపొందించు కుంటారు. సూపర్ నోవా శిబిరం లింగ-సమాన ప్రపంచాన్ని సృష్టించేందుకు పని చేసే లింగ రాయబారులను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుంది.10 రోజుల కార్యకలాప ఆధారిత శిబిరం వినోద భరితమైన శక్తినిచ్చేవిగా నిండిపోయింది. లింగ సమాన సమాజాన్ని నిర్మించడంలో సహాయ పడటానికి విద్యార్థులు తమ గురించి బాధ్యతల గురించి మరింత అవగాహన ఉంటారు. వాయిస్ 4 గర్ల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా, అనూషా భరద్వాజ్ మాట్లాడుతూ అబ్బాయిలు వాయిస్ 4 గర్ల్స్ యాక్టివిటీ బేస్డ్ క్యాంప్ లకు హాజరైనప్పుడు వారు తమ చుట్టూ ఉన్న చాలా మూఢనమ్మకాలు,పద్ధతులను ప్రశ్నించడం ప్రారంభిస్తారు. అబ్బాయిలు,అమ్మాయిలుల ఏడవ కూడదని,త్వరగా పెళ్లి చేసుకోవాలని అమ్మాయిలను ప్రతిదాన్ని ప్రశ్నిస్తారు.లింగ సమాన ప్రపంచాన్ని నిర్మించడానికి అబ్బాయిలు తమ వంతు ప్రయత్నం చేస్తారు10 రోజుల ఫైర్ ఫ్లైస్ ప్రోగ్రామ్ ని ముగించడానికి, ప్రశంసా కార్యక్రమం నిర్వహించ బడుతుంది. అక్కడ అబ్బాయిలు నేర్చుకున్న వాటిని ప్రదర్శిస్తారు, ధృవపత్రాలు అందుకుంటారు.

# టియుడబ్ల్యూజే-ఐజెయు కరీంనగర్ జిల్లా శాఖ 2025 డైరీ ఆవిష్కరణ...



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియు డబ్ల్యూజె ఐజేయు కరీంనగర్ జిల్లా శాఖ ముద్రించిన 2025 డైరీని స్థానిక యూనియన్ కార్యాలయం ప్రెస్ భవన్ లో ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్ కొయ్యడ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కరీంనగర్ జిల్లా శాఖ డైరీ ని ముద్రిస్తుందని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా 2025 డైరీని ముద్రించామని... జర్నలిస్టుల దినచర్యలో భాగంగా ఉపయోగపడే విధంగా సమగ్ర సమాచారంతో అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని ప్రపంచంలో జరిగే ప్రతి విషయాన్ని అందులో పొందుపరచుకునే విధంగా ఉంటుందని ఈరోజు డైరీ ని ఆవిష్కరించుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, కోశాధికారి గాజుల వెంకటేష్ రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు విజయసింహారావు,నర్సింగోజు మహేందర్, రాష్ట్ర సోషల్ అండ్ డిజిటల్ మీడియా క్యాంపెనింగ్ కమిటీ సభ్యులు ఒంటెల కృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు సయ్యద్ ఇమాముద్దీన్ ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి ఊరడి రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, ఏ శైలేందర్, ఎండి సుకూర్, సంయుక్త కార్యదర్శులు దాడి సంపత్, పోలు సంపత్, నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ ఎంఎ అసాద్, వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ తోడేటి తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, కె గంగరాజు, ఎలిగేటి శ్రీనివాస్, సిరిసిల్ల అనిల్, ఏండి రఫీ, ఆర్ నర్సింగం, బుర్ర పరశురామ్ గౌడ్, కె రఘు, కె చేతన్ క్రాంతి, బి సదానందం, జి కేశవరెడ్డి, ఎండి అఫ్జల్ పాషా, జక్కుల సుమ, రామడుగు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి రామస్వామి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# బుర్రకథ పితామహుడు షేక్ నాజర్, ప్రజా కళాకారుడు గరికపాటి రాజారావుల సంయుక్త జయంతి



**కాప్రా,జనవరి 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో 5/ 2/ 2025 ఉదయం 11 గంటలకు కమలానగర్ ఆఫీసులో ప్రముఖ ప్రజా కళాకారుడు గరికపాటి రాజారావు మరియు బుర్రకథ పితామహుడు షేక్ నాజర్ జయంతుల సందర్భంగా సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గౌడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. సంస్మరణ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా గరికపాటి రాజారావు గారి చిత్రపటానికి ప్రముఖ కళాకారుడు బొమ్మగాని రుక్కయ్య, ఈసీఐఎల్ లో ఆఫీసర్గా రిటైర్డ్ అయిన ఎం భాస్కర్ రావులు షేక్ నాజర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుక్కయ్య మాట్లాడుతూ "కళ కళ కోసం కాదు ప్రజల కోసం" అని నినదించి ఆచరణలో చూపించిన ప్రజా కళాకారుడు గరికపాటి రాజారావు గారు అటు నాటక రంగాన్ని, ఇటు సినిమా రంగంలో కూడా తమ ముద్ర వేశారని చెప్పారు. అనేకమంది ప్రజా కళాకారులను సృష్టించడమే కాకుండా తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం సర్కార్కు వ్యతిరేకంగా మొక్కవోని పోరాటాలు చేశారని అన్నారు. షేక్ నాజర్ గారు పేద కుటుంబంలో పుట్టి బుర్రకథలు కొత్త వరవొడిని సృష్టించిన మహనీయులను చెప్పారు. ఎం భాస్కర్ రావు, కోమటి రవి, నారాయణరావు, శివరామకృష్ణ, గిరీష్ తదితరులు ప్రసంగించారు. అధ్యక్షులు గౌడుగు యాదగిరి రావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట కాలంలో నిర్బంధాలకు ఎదురొడ్డి ప్రజాకళలతో ప్రజలను చైతన్య పరిచిన గొప్ప మహానుభావులని నాడు మతత్వానికి వ్యతిరేకంగా ప్రజలందరికీ ఐక్యపరిచి పోరాటాలు చేసిన చరిత్ర కలిగి ఉందని అన్నారు. నేడు ప్రజలను మతోన్మాదంతో రెచ్చగొట్టి ప్రజలను చీలికలు తీసుకొస్తున్న తరుణంలో ఈ మహనీయులను తలుచుకొని వారి బాటలో నడవటం ఎంతో అవసరమని అన్నారు. అనంతరం సభ్యులందరూ మహనీయుల చిత్రపటాలకు పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాసరావు, ఉన్నికృష్ణన్, శోభ, శారద, గౌస్య, జి శివరామకృష్ణ, లక్ష్మయ్య, గిరీష్ నారాయణ రావు, వెంకటేశ్వరరావు, గౌడుగు యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు
- మాదిగల దామాషా ప్రకారం 11 శాతం రిజర్వేషన్‌లను అమలు జరపాలి

**ఖమ్మం, ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** మూడు దశాబ్దాల కాలంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో సమన్యాయం, సామాజిక న్యాయం ఉందని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, అనగారిన వర్గాలకు చెందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీలోని 59 ఉపకులాలకు దామాషా ప్రకారం సమన్యాయం, సామాజిక న్యాయంకోసం జరుగుతున్న పోరాటానికి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమన్నారు. ఏక్ సభ కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్, సబ్ కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్కా




సహకారంతో ఎస్సీ వర్గీకరణను చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వర్గీకరణ ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని, జైలు పాలయ్యారని అయినప్పటికీ ఉద్యమాన్ని ముందుకు నడిపి వర్గీకరణ విజయాన్ని ముద్దాడిన మాన్యశ్రీ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్నకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానన్నారు. ఎస్సీ వర్గీకరణలో మాదిగ, మాదిగ ఉపకులాలకు 9శాతం కాదు దామాషా ప్రకారం 11శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు వేల్పుల నరసింహారావు, నాయకులు ఎర్రగుట్ట రమేష్, లంకా వెంకటేశ్వర్లు, ఊదగాని రంజిత్, గుండ్ల రత్నబాబు, కనకం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్‌లో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ ర్యాలీ

- ఈ కార్యక్రమానికి కుల సంఘాలు, ప్రజా సంఘాల మద్దతు





**జవహర్ నగర్, జనవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేల గొంతులు,లక్ష డప్పుల కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ ఆధ్వర్యంలో జవహర్ నగర్ బాలాజీ నగర్ లోపెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యం ఆర్ పి యస్ నాయకులు,ప్రజాసంఘాల నాయకులు,మహిళా సంఘాలు,ప్రజా ప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.షెడ్యూల్ కులాలకోటను కులాలవారీగా వర్గీకరించడానికి ఎస్సి వర్గీకరణ పోరాటం 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నాడని అన్నారు.షెడ్యూల్ కులాల కోటలో ఉద్యోగాలు అవకాశాలు సమన్యాయం కోసం షెడ్యూల్ కులాల దమాషా ప్రకారం అందరికీ అందాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించిన విషయం గుర్తు చేశారు.మాదిగలకు అన్యాయం జరుగుతుందని ఎస్సీ వర్గీకరణ అంశం సామాజికంగాను రాజకీయంగాను కూడా నలిగిపోయిందని గుర్తు చేశారు.భారత రాజ్యాంగం సామాజికమైన గౌరవాన్ని కల్పించడానికి విద్యా ఉద్యోగం సంక్షేమం రాజకీయరంగం లో సమానమైన వాటా అవసరమని భావించిన రాజ్యాంగ నిర్మాతలు అవకాశం కల్పించేందుకు రిజర్వేషన్లను ఏర్పరిచారు.ఈ అవకాశాల కోసం అందరికీ సమానంగా అందాలని ప్రధానంగా శ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేస్తూ 59 కులాలకు దమాషా ప్రకారం పంచి పెట్టాలన్నది ఎస్సీ వర్గీకరణ అంశం అని అన్నారు.రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఉభయసభలు పచ్చ జెండా ఊపాయి. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నాలుగు సిఫారసులు చేసింది. దీంతో మూడు దశాబ్దాలుగా వర్గీకరణ కోసం చూస్తున్న వారికి లబ్ధి చేకూరతదని అన్నారు.క్రిమిలేయర్ సిపారస్ ను తిరస్కరించింది. మంత్రిమండలి ఆమోదించిన అనంతరం సంబంధిత నివేదికను మంగళవారం శాసనసభ శాసన మండలి లో ప్రవేశపెట్టింది. రెండు చోట్ల నివేదికను ఆమోదం లభించింది. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల ప్రజలు అందరూ కలిసి లక్ష డప్పులు వెయ్యి గొంతుకలో భాగంగా బాలాజీ నగర్ లో వర్గీకరణకు మద్దతుగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు కుతాడి శ్రీనివాస్ ఎరుకల,మేకల కావ్య యాదవ్ మాజీ మేయర్,శంకర్ గౌడ్,చైతన్య మహిళా సంఘం ఆలూరి సావిత్రి,PDM కుమార్,ప్రజా కళామండలి రాష్ట్ర అధ్యక్షులు జాన్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నర్సింగ్ రావు జిట్ట శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పలు సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలిపగా అన్ని బస్తీల్లో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు. సహకరించిన అన్ని కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు అదేవిధంగా జవహర్ నగర్ ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాప్రా మండల ఇన్చార్జి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ పేరుపేరునా ప్రత్యేకమైన కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.



## అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న గన్నేరువరం మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు గంప మల్లేశ్వరి, అట్టికం శారద, పుల్లెల లక్ష్మి, తీగల మోహన్ రెడ్డి లను ముందస్తుగా గన్నేరువరం ఎస్ఐ తాండ్ర నరేష్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ చేసిన పనులకు రాష్ట్ర ప్రభుత్వ బిల్లులు చెల్లించలేక అప్పుల పాలై అన్ని అమ్ముకుంటున్నారని సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు తీగల మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మాజీ సర్పంచుల చేసిన పనులకు బిల్లులు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రెండు రోజుల నుంచి పోలీసులు ఉదయం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచుకొని సర్పంచ్లను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఏమి పని చేసుకోకుండా అన్ని విధాల నష్టపోతున్నామని నాయకులు ఆవేదన చెందుతున్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి బి ఫాం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి..



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి బీఫామ్ ను బుధవారం రోజున హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ



**నర్సంపేట, ఫిబ్రవరి 05(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను వరంగల్ మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ టి రమేష్ ఆకస్మిక తనిఖీలో వంట గదులు, విద్యార్థుల వసతి గృహం, విద్యార్థుల స్టోర్ రూములు తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ సుమన్ , శ్రీధర్ ఇంటర్మీడియట్,ల్యాబ్, ప్రాక్టికల్ రూమ్‌లు సందర్శించారు. బి విజయపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ పాల మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల అరెస్టు విడుదల

**టేకుమట్ల, ఫిబ్రవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంలో టేకుమాట్ల మండల స్థానిక సర్పంచులను నిన్న మరియు ఈరోజు స్థానిక పోలీస్ స్టేషన్లో బైండోవర్ చేస్తూ తాజా మాజీ సర్పంచుల హక్కులను కాల రాస్తున్నారని ఉద్దమారి మహేష్ అని అన్నారురాష్ట్ర ప్రభుత్వం తాజా మాజీ సర్పంచుల పై ప్రజా వ్యతిరేక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు, అక్రమ అరెస్టులతో బైండోవర్ మాజీ సర్పంచుల న్యాయమైన డిమాండ్ల పోరాటాన్ని అణచి వేయలేరని అని అన్నారు,గతంలో పలుమార్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కి మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ సమస్యను వారికి విన్నవించిన సందర్భంలో వారు మాట్లాడుతూ పాత సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు పోతామని బూటకపు హామీ ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలు హామీలకు విరుద్ధంగా ఉన్నాయని రాష్ట్రంలోని మొత్తం సర్పంచులను మోసం చేశారని దుయ్యబట్టారు,ఇకనైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మేల్కొని తాజా మాజీ సర్పంచుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు కోలీపాక రాజయ్య, బిలకంటి ఉమేందర్రావు,చదువు మధుర మహేందర్ రెడ్డి,నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.



# కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీలలో వర్గీకరణ చేపట్టాలి..

- 27న ఆదివాసి మహిళా సంఘం జిల్లా సదస్సు..
- తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య



**బయ్యారం, ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో కోదండ రామచంద్ర స్వామీ ఫంక్షన్ హాల్లో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం వహించగా రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, రాష్ట్ర కార్యదర్శి వట్టం కన్నయ్య లు హాజరయ్యారు. జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీల మాదిరిగానే రాష్ట్రంలో ఎస్టీలలో వర్గీకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ అలాగే ఆదివాసి మహిళా సంఘం జిల్లా సదస్సు గూడూరు మండలం కేంద్రంగా ఫిబ్రవరి 27న నిర్వహించాలని, మహబూబాబాద్,కేసముద్రం, గూడూర్ తుడుం దెబ్బ మండల కమిటీలు నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కమిటీ సమావేశంలో తీర్మానించారు. అనంతరం బయ్యారం మండల కమిటీ ని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా అల్లెం కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా తోలేం మురళి,ఉపాధ్యక్షులుగా బొల్లి మల్సుర్,కుంజ విక్రమ్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమల శివకుమార్,జిల్లా నేతలు భీమల గోపాల్,వాసం వెంకన్న, గట్టి వెంకటేశ్వర్లు,చింత సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# చలివాగులో ఈతకు వెళ్లి హాస్టల్ విద్యార్థి మృతి

- న్యాయం చేయాలంటూ. మృతదేహంతో హాస్టల్‌లో ఆందోళన
- సీఐ చొరవతో మృతదేహం చిట్యాల మార్చురికి తరలింపు



**మొగుళ్ళపల్లి,జనవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తల్లి తన కొడుకు విద్యావంతుడై ఉన్నత స్థాయిలో ఉండాలని, ఎన్ని కష్టాలు వచ్చిన తట్టుకొని. కొడుకు చదువులో రాణించాలని కోటి ఆశలతో ఎదురుచూస్తుంది. అలాంటి తల్లికి తన కొడుకుని మృత్యువు మింగేసిందని తెలియడంతో ఆకన్న తల్లి కడుపుకోత వర్ణాతీతం. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఎస్. సి. బాలుర వసతి గృహంలో చదువుకున్న విద్యార్థి సరదాగా ఈతకు వెళ్లి మృతి చెందాగా ఆకుటుంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వసతి గృహం వార్డెన్ నిర్లక్ష్యమే మా అబ్బాయి మృతికి కారణం అంటూ. ఆ తల్లి రోధనలతో చుట్టూ ప్రక్కల వారు కన్నీటి పర్యంతం అయ్యారు.స్థానికులు అందించిన సమాచారం మేరకు. టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి పురాణం సంతోష్ మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఎస్సి బాలుర వసతి గృహంలో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్నాడు . బుధవారం రోజున మొగుళ్లపల్లి గ్రామ శివారులోని చలివాగులో సరదాగా ఈత కొట్టెందుకు హాస్టల్ నుండి తోటి మిత్రునితో కలసి వెళ్లడం జరిగింది. మిత్రునికి ఈత రాదని చెప్పగా మృతుడు సంతోష్ ఈతకు వెళ్లిన ప్రదేశంలో లోతు ఎక్కువగా ఉండడంతో నీటిలో మునిగి మృతి చెందాడు. తోటి మిత్రుడు కాపాడండి అంటూ అరుపులు చేయగా. సమీపంలో పొలం పనులు చేస్తున్నవారు. ఘటన స్థలానికి చేరుకొగా సంతోష్ నీటిలో మునిగిపోగా మృత దేహాన్ని బయటకు తీశారు. కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలంటూ. మృత దేహంతో రెండు గంటల పాటు ఎస్సి బాలుర వసతి గృహంలో ఆందోళన చేపట్టాగా. చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, ఎస్సై బి అశోక్, మొగుళ్లపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ సునీత. మండల తహసీల్దార్ జాలి సునీత, సంఘటన స్థలానికి చేరుకొని బాద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సంతోష్ కుటుంబానికి న్యాయం చేస్తామని నచ్చజెప్పడంతో మృతదేహన్ని హాస్టల్ నుండి పోస్ట్ మార్టం నిమిత్తం చిట్యాల సివిల్ ఆసుపత్రిలోని మార్చురికి తరలించడం జరిగింది.గత పద్నాలుగు నెలల క్రితం సంతోష్ తన తండ్రి తో కలసి చలివాగులో చేపలు పట్టేందుకు వెళ్లగా సంతోష్ నీటిలో మునిగే క్రమంలో తండ్రి కొడుకుని రక్షించి తాను నీటిలో మునిగి మృతి చెందాడు. నాడు తండ్రి నేడు కొడుకు చనిపోవడం బాధాకరమని గ్రామస్తులు కంట తడిపేట్టారు.

# న్యాయవాది గంధం శివపై దాడికి న్యాయవాదులు విధుల బహిష్కరణ, ధర్నా!



**హనుమకొండ, ఫిబ్రవరి 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లాకు చెందిన న్యాయవాది గంధం శివ పై పోలీసుల దాడిని ఖండిస్తూ బుధవారం వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి పెద్ద ఎత్తున న్యాయవాదులు ధర్నా నిర్వహించడం జరిగింది.జిల్లా కోర్టు ఆవరణలోని రెండు ప్రధాన గేట్ల వద్ద న్యాయవాదులు బైటాయించి నినాదాలు చేశారు. న్యాయవాది గంధం శివపై దాడికి పాల్పడిన పోలీసులను వెంటనే శిక్షించాలని, వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్స్ దుస్స జనార్ధన్, బైరపాక జయకర్, వరంగల్ బార్ అధ్యక్ష కార్యదర్శులు తీగల జీవన్ గౌడ్, ముధర్సిర్ ఖయ్యూం, సీనియర్ న్యాయవాదులు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దసాని సహోదరు రెడ్డి, వద్దిరాజు గణేష్, అంబరీష్ రావు, షేక్ నబీ, గుడిమల్ల రవికుమార్, వి కోటేశ్వరరావు, ఐఏఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమ నాదం శ్రీనివాస్, వలస సుధీర్,కొండ బత్తుల రమేష్ బాబు, బిల్లా ప్రభాకర్, పులి సత్యనారాయణ, చిల్లా రాజేంద్రప్రసాద్, సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి, కొత్తపల్లి చిరంజీవి,మేరుగు సుభాష్, గంజి నవీన్, సిరిమల్ల అరుణ, అనిత, కవిత, న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు సీనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు పెద్ద ఎత్తు పాల్గొన్నారు. కాగా న్యాయవాది గంధం శివపై దాడికి పాల్పడిన పోలీసులను కఠినంగా శిక్షించాలని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమనాధం శ్రీనివాస్ పత్రికలకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు.



# కన్న తల్లిని గెంటేసిన కొడుకు

- ఆర్డీవోను ఆశ్రయించిన తల్లి కేసు నమోదు



**జగిత్యాల,ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** కడుపున పుట్టిన పిల్లలే వృద్ధాప్యంలో కన్నవారిని వదిలించు కుంటున్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందినా గుగ్గిళ్ల నర్సవ్వ( 80) అనే వృద్ధ తల్లిని ఆమె కట్టుకున్న స్వంత ఇంటి లో నుంచి నడిపి కొడుకు మల్లయ్య గెంటి వేశాడని సీనియర్ సిటీజేన్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆశ్రయించింది. బుధవారం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఆ వృద్ధురాలు ఏడుస్తూ విలేకరులతో తన గోడు వెళ్లబోసుకుంది.తనకు ముగ్గురు కొడుకులుండగా మనిషికి మూడున్నర ఎకరాల భూములను పంచి ఇచ్చానని,చిన్న కొడుకు 9 ఏండ్ల కిందనే మరణించినాడని, పెద్దకొడుకు శంకర్,నడిపి కొడుకు మల్లయ్యలు తనను పోషించడము లేదని ,పైగా నడిపి కొడుకు మల్లయ్య తనను కొట్టి బలవంతంగా నా భర్త కట్టిన ఇంటి లో నుంచి వెళ్ళగొట్టాడని, తన స్వంత ఇంటి లో నాకు నివాసం కల్పించాలని,నా ఇద్దరు కొడుకులు నన్ను పోషించేలా,వైద్య ఖర్చులు పెట్టేలా వృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ను కోరింది. అనంతరం ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి తఫజుల్ హుస్సేన్ కు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను వెంట తీసుకుని వెళ్లి ఫిర్యాదు చేసింది. ధీంతో ఆ వృద్ధ తల్లి ఫిర్యాదు పై వయోవృద్ధుల సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి),సెక్షన్ 4 (1),సెక్షన్ 24 ల కింద కొడుకులపై కేసు నమోదు చేసినట్లు ఆర్డీవో కార్యాలయం పరిపాలన అధికారి తఫజుల్ హుస్సేన్ తెలిపారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ సభ్యుడు వెల్ముల ప్రకాష్ రావు,సంరక్షణ చట్టం సెక్షన్ అసిస్టెంట్ పద్మజ,లు పాల్గొన్నారు.

# దేశ స్థితిగతిని మార్చే బడ్జెట్... వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ అడుగులు



**గంగాధర, ఫిబ్రవరి 5(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గం గంగాధర మండలంలో గంగాధర మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఈరోజు గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బడ్జెట్ లో రక్షణ ,విద్య ,వైద్యం వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యం.12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు కోట్లాదిమందికి గొప్ప శుభవార్త.50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులనుప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి.కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని , అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని గంగాధర మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ అన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రావణ్ జిల్లా కోశాధికారి వైద రామాంజం మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం , స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించారన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ నుంచిమినహాయించడంతో వాటికి సంబంధించిన మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం, క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చౌకగా లభించే విధంగా బడ్జెట్లోకేటాయింపులు జరపడం శుభపరిణామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పుధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం, పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టిం చడం కోసం , గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగు పరచడానికి బడ్జెట్లో భారీ కేటాయింపులు జరిగాయన్నారు. 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైందని, బడ్జెట్ కేటాయింపులన్నీ అన్ని వర్గాలకు, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు , కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్ సోనియా, రాహుల్,కమ్యూనిస్టులు,మావోయిస్టులు ,అర్బన్ నక్సల్స్, నేరగాళ్లు, మాఫియా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ బడ్జెట్ భయపెట్టిందన్నారు. 12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే , ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షులు కోల అశోక్, సదాల భాస్కర్, బొమ్మ కంటి రాజిరెడ్డి, గాలిపెల్లి శ్రీనివాస్,సుద్దాల రవీందర్ రెడ్డి,సర్వ శీను,తాళ్ల రాజశేఖర్ రాజేంద్రప్రసాద్,హర్ష రాజు,వొడ్నాల రాజు, ప్రణయ్,ప్రభాకర్ రెడ్డి,మహేష్ భార్గవ్,కట్ల వెంకటేష్,కుమార్ కొమురయ్య,అనిల్ శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి

- కన్వీనర్ మహాదేవుని జగదీష్



**నర్సంపేట, ఫిబ్రవరి 05(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట బీసీ హక్కు ల సాధన సమితి నర్సంపేట కన్వీనర్ మహాదేవుని జగదీష్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా నిర్వహించి బీసీ సంఘాలకు న్యాయం చేయాలని నినాదాలతో ర్యాలీగా వెళ్లి ఆర్డీవో పీ.ఉమారాణి కి వినతి పత్రం అందజేసిన అనంతరం మహాదేవుని జగదీష్ మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ వారు 1931 సంవత్సరంలో చేసిన కుల జన గణన తప్ప స్వాతంత్రం అనంతరం ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టలేదని 2011 సంవత్సరంలో చేపట్టిన జనాభా లెక్కలు ఉన్నాయని ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో బీసీలకు 50% రిజర్వేషన్ అమలు చేయాలని చట్ట సభలో బడ్జెట్లో బీసీల వాటా బీసీలకు దక్కాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోక్ కన్వీనర్స్ వోర్స్ సాంబయ్య, ఆకారపు మోహన్, షేర్ల శ్రీనివాస్, ఇల్లందుల సాంబయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల, సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి



**జగిత్యాల,ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** సైబర్ నేరాలు, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలమేరకు సైబర్ నేరాలు పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. జిల్లా పోలీసుల ఆద్వర్యంలో వివిద పోలీస్ స్టేషన్ల పరిదిలో సైబర్ నేరాల నివారనే లక్ష్యం గా విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ జాగక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా ఈ రోజు సైబర్ భద్రత తో పాటు ప్రస్తుత మోసాలు,ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, Crypto/bitcoin frauds, Pyramid/MLM frauds, Jumped Deposit frauds,వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ యెక్క కార్యక్రమ0 లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.

## వకీల్ సాబ్ గోద బిక్షపతికి ఘనంగా సన్మానం

**టేకుమట్ల, ఫిబ్రవరి 5 (పిసీడబ్ల్యూ న్యూస్):** బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణలో సభ్యత్వం తీసుకొని లాయర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న గోదా బిక్షపతి అన్న కి రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పుల్ల సంజీవరావు సినీ గేయ రచయిత నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సంజీవరావు మాట్లాడుతూ విద్యను ఆయుధంగా మలుచుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే బిక్షపతి గారిని ఆదర్శ తీసుకోవాలని అన్నారు మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ పేదరికానికి అధైర్య పడకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని అంది పుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన బిక్షపతి ని చూస్తే ఆనందంగా ఉందని అన్నారుబహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ నెంబర్ సంగి రవి మాట్లాడుతూ ఎంతోమంది దళిత బహుజనులకు బిక్షపతి అన్నగారు ఒక రోల్ మోడల్ అని పేద ప్రజలకు న్యాయం చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సంగీ రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ఉపసర్పంచ్ విజయ బంగారి దొంతుల శ్రీనివాస్ గారు గ్రామ మిట్టపల్లి మిత్రమండలి అధ్యక్షులు పుల్ల సతీష్ బహుజన సమాజ్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షులు సంఘీ రవి వర్మ రమేష్ బిక్షపతి మిత్రులు పాల్గొని ఘనంగా సన్మానించారు



## వికసిత్ భారత్ వైపు అడుగులు

- నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం
- వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి





**నర్సంపేట, ఫిబ్రవరి 05(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం దగ్గర నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం మాట్లాడుతూ ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్. ప్రతి భారతీయుడి కలలను నెరవేర్చే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ తో పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ పద్దు దేశాన్ని వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుందని పేర్కొన్నారు.ఈ బడ్జెట్ మాత్రం ప్రజల జేబులు నింపేందుకు, సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించింది" అని పేర్కొన్నారు.కొత్త ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విశ్వకర్మలు, మహిళలు, స్వయంసహాయక సంఘాలు,యంఎస్ యంఈ లు, భారీ వ్యాపార సంస్థల అవసరాలు తీర్చేలా ఇండియా పోస్ట్ పనిచేస్తుందని తెలిపారు. 50 కోట్ల రూపాయలతో విద్యారంగం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్లో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు.రానున్న ఐదేళ్లలో మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులలో వైద్య సీట్లు 75 వేలకు పెంచాలనే లక్ష్యంతో వచ్చే సంవత్సరం కొత్తగా 10వేల అదనపు సీట్లు తీసుకురానున్నట్టు తెలిపారు.ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు, కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్, కమ్యూనిస్టులు, నేరగాళ్లు, మాఫియా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ భయపెట్టిందన్నారు.12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహ రాములు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,ఆబోతు రాజు యాదవ్, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు శీలం రాంబాబు,జుర్రు రాజు,బోడ గోల్యా,జిల్లా కౌన్సిల్ సభ్యులు పొదిల్లా రామచందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, కూనమల్ల పృథ్వీరాజ్, శీలం సత్యనారాయణ, కొంపెల్లి రాజేందర్, నియోజకవర్గ బిజెపి నాయకులు జూలూరు మనీష్ గౌడ్, వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత, నర్సంపేట పట్టణ మరియు నియోజకవర్గ బిజెపి నాయకులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శ



**ఖానాపూర్, ఫిబ్రవరి 05 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాగంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన వివిధ కుటుంబాలను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆంధ్రప్రభ సీనియర్ రిపోర్టర్ తడుగుల స్వామి తండ్రి తడుగుల నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు ప్రమర్శించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అరుగుల యాకస్వామి తల్లి ముత్తమ్మా కుటుంబాన్ని, మరియు ఇటీవలే మృతి చెందిన కోలా కృష్ణ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. మనుబోతులగడ్డ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు జున్ను భిక్షం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన షేక్ మహబూబ్ పాషా కుటుంబాన్ని కలిసి ఆరోగ్యాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు.నాజీతండ గ్రామా బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు అంగోత్ వెంకన్న తండ్రి అంగోతు పాప మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ, జడ్పిటిసి, మాజీ సర్పంచ్లు, క్లస్టర్ బాధ్యులు, వివిధ గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం

- చేసిన గోవిందరావుపేట బీసీ సెల్ మండల అధ్యక్షులు కడబోయిన రవి
- ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అందరినీ సమంగా చూస్తూ సమాన వాటా కల్పించాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**ములుగు జిల్లా, ఫిబ్రవరి 05 (పిసీడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద గల ఇందిరా గాంధీ విగ్రహం వద్ద గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలాభిషేక మహోత్సవ కార్యక్రమానికి మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ విచ్చేసి బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భముగా వెంకటకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన యావత్తు భారత దేశానికే ఆదర్శం అని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ గారు ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మంత్రి సీతక్క కి మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అధికారంలోకి వచ్చాక సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి కులాల ప్రకారం కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఎన్నికల్లో సమాన వాటా కల్పిస్తూ బీసీలకు 46.25% వాటాను కల్పించిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే అత్యుత్తమ పథకాలతో రైతులకు గిట్టుబాటు ధర రెండు లక్షల పంట రుణమాఫీ రైతు భరోసా ద్వారా ఎకరానికి సంవత్సరానికి 12000/- రూపాయలు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ఉచిత విద్యుత్ 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఎన్నో పథకాలతో పేదరిక నిర్మూలన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన దూసుకుపోతుంది అని దేశంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రాలన ఆదర్శం అని అన్నారు అన్ని వర్గాల కులాల ప్రజలకు సమాన హక్కులు అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరి ప్రసాద్ గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు బిసి వర్సెస్ రెడ్డిన?: విజయ్ కుమార్ నారమళ్ళ జర్నలిస్ట్



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 5(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్, నిజామాబాద్, మెదక్ మరియు అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నిక, మొదటినుండి రసవత్తరంగా ఉంది, గత రెండు నెలల నుండి అధిష్టానం టికెట్లు ఇవ్వకముందే ఆశావాహులు ప్రచారం ప్రారంభించారు, కాంగ్రెస్ అధిష్టానం ఆచితూచి చివరకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి, అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది, ఎమ్మెల్సీ ఎన్నికలకు బరాస దూరంగా ఉండేలా కనిపిస్తుంది, బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించినప్పటికీ, అతను మెదక్ జిల్లా వాసి కావడం వల్ల, మిగతా జిల్లాలలో పెద్దగా ప్రభావం చూపించలేకపోతున్నారు, ఒకరకంగా చెప్పాలంటే ప్రస్తుతానికి పోటీ ఇద్దరి మధ్య ఉన్నట్లే, ఒకరు ప్రసన్న హరికృష్ణ తన ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి, ప్రజా సేవ చేస్తానని ముందుకు వచ్చారు, ఇతను బీసీ సామాజిక వర్గానికి సంబంధించిన వ్యక్తి, ఇంకొక అభ్యర్థి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఎట్టకేలకు కాంగ్రెస్ టికెట్ సాధించగలిగాడు, ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కార్యకర్తలు ఎక్కువగా ఉండటం కారణంగా, తన విజయం సులభం అని భావిస్తున్నారు, ఆర్థికంగా బలంగా ఉన్న వ్యక్తి, సులభంగా గ్రాడ్యుయేట్స్ ఓట్లు సంపాదించుకుంటారు అనే ఆలోచనలో ఉన్నారు, ఇక అసలు విషయానికి వస్తే ఇక్కడ ఎన్నిక అభ్యర్థుల కంటే, కులానికి ప్రాముఖ్యత ఉన్నట్టుగా కనిపిస్తుంది, ఎంతోకాలంగా బీసీ గణాంకాల విషయంలో పోరాటం చేస్తోంది, చివరికి ఆ ఫలితం కూడా వచ్చింది, అత్యధిక జనాభా కలిగిన బీసీలు, రాజకీయంగా ఎదగాలని, జనాభా ప్రకారం తమకు టికెట్లు ఇవ్వాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ, ఇటీవల బహిరంగంగానే బిసి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని వేదికల మీద నుండి నేరుగానే చెబుతున్నారు, ఇటీవల జరిగిన ఒక బీసీ సభలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నేరుగానే బీసీ అభ్యర్థికి బిసి లందరూ మద్దతు ఇవ్వాలని కోరారు, అలాగే రెడ్డి సామాజిక వర్గం నుండి రేవంత్ రెడ్డి చివరి సీఎం అని వ్యాఖ్యానించారు, ఇదంతా చూస్తా ఉంటే ఎన్నికలు అభ్యర్థుల కంటే, బీసీ వర్సెస్ రెడ్డి లా కనిపిస్తుంది, ఫలితాల కోసం వేచి చూడాల్సిందే అని అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికు చిత్రపటాలకు పాలాభిషేకం





**నడికూడ, ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల కేంద్రంలో మంగళవారం నడి కూడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు, పార్టీ నేతలు, నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు పాలాభిషేకం పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తప్పా ఎవరుకూడా సామజిక న్యాయం చేయలేరు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతన శకం ప్రారభించిందన్నారు. చరిత్రలో లేని విధంగా బీసీ లకు చట్ట బద్దత కల్పించిందని, రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొల్పిందన్నారు. కొందరు రాజకీయ ఉనికిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, స్పష్టమైన నివేదికలను బీసీ కుల గణనలో తేల్చి చెప్పారన్నారు. ప్రధాన కార్యదర్శి డా మహల్ రావు, మాజీ జడ్పీటీసీ కోడెపాక సుమలత కర్ణాకర్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, మండల సమన్వయ కమిటీ సభ్యులు గోల్కొండ సదానందం, పాడి ప్రతాపరెడ్డి, పార్నెం మల్లారెడ్డి, రవీందర్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ అనుబంధ సంఘాలు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటిసి శ్యాం కుమార్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి శ్యామ్ కుమార్ రెడ్డి తీవ్ర అనారోగ్యంతో హన్మకొండ హంటర్ రోడ్డులోని ప్రయివేట్ అస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్నీ తెలియసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అస్పత్రికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శ్యామ్ కుమార్ రెడ్డి కి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మాదిగ మేధావుల ఫోరం- కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డికి కృతజ్ఞత సదస్సు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05(పీసీడబ్ల్యూ న్యూస్):** గత 30 సంవత్సరాలుగా మాదిగ మరియు మాదిగ ఉపకులాల చిరకాల కోరిక అయినటువంటి ఎస్సీ రిజర్వేషన్ లను, భారత ఉన్నత న్యాయస్థానం తీర్పుకు అనుగుణంగా ఈరోజు 04 ఫిబ్రవరి 2025 నాడు, అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టినందుకు, కరీంనగర్ మాదిగ మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షులు, బండా శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి కి, దామోదర రాజనర్సింహ మరియు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేశారు. ఈ కృతజ్ఞత సభకు ముఖ్య అతిథులుగా హాజరైన మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఆరేపల్లి రాజేందర్ మాట్లాడుతూ, ఒక చారిత్రాత్మకమైన తీర్పుకి చట్టబద్ధత కల్పించిన ఒక గొప్ప వ్యక్తి అనుముల రేవంత్ రెడ్డి అని కొనియాడారు. సెక్రటరీ జనరల్ ప్రొఫెసర్ నతానియేల్ గారు మాట్లాడుతూ, గతంలో అనేక ప్రభుత్వాలు అసెంబ్లీ సాక్షిగా తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించడం మాత్రమే జరిగింది, కానీ చట్టబద్ధత కార్యాచరణ రూపం దాల్చలేదు అన్నారు. కోశాధికారి శ్రీ బెజ్జంకి రాంబాబు మాట్లాడుతూ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల యొక్క కష్ట సుఖాలను తెలుసుకొని మాదిగలకు అండగా నిలబడినందుకు మాదిగ జాతి మొత్తం కూడా రేవంత్ రెడ్డి కి మరియు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటుంది అని అన్నారు. ఫోరం ముఖ్య సలహాదారులు పల్లెల వీరస్వామి మరియు శ్రీ వాసపాక నరసింహ లు అనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనుముల రేవంత్ రెడ్డి ఫోటోకి కృతజ్ఞత భావంతో పాలాభిషేకం చేశారు. ఈ సధస్సు లో అనేక మంది వక్తలు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రశంసించారు.

# డూపాంట్ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో మరుగుదొడ్లు ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 05(పీసీడబ్ల్యూ న్యూస్):** సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా, డుపాంట్ సీఎస్ఆర్ బృందం ఆధ్వర్యంలో నగరంలోని రెండు పాఠశాలల్లో టాయిలెట్ సౌకర్యాలను ప్రారంభించినట్లు సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా ప్రోగ్రామ్స్ పార్టనర్‌షిప్స్ వైస్ ప్రెసిడెంట్ పూనమ్ సేవక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బోవెన్‌పల్లిలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు తిరుమలనగర్‌లోని ప్రభుత్వ హైస్కూళ్లలో మడ్‌ఫోర్ట్ చొరవతో నిర్మించిన 10 మరుగుదొడ్లు, 21 మూత్రశాలలు, మడ్‌ఫోర్ట్‌లో 16 మరుగుదొడ్లు, 23 మూత్రశాలలు 1120 మంది విద్యార్థులకు సహాయ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు క్రిషన్ ఫోఫాలియా, ఉమా శ్రీరాములు, సీతా రామాంజనేయులు, సుఖేందు బందు, టాట్యానా ద్యద్యుక్ తోపాటు స్కూల్ ప్రిన్సిపాళ్లు మధుసూదన్ రెడ్డి, ఐరీన్ సుప్రద పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం: బీసీ సెల్ మండల అధ్యక్షుడు మార్గం మల్లేశం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం బీసీ కులగున చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన పూర్తి చేసి శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా గన్నేరువరం కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మార్గం మల్లేశం హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ బీసీ కుల గణన బిల్లుతో రాజకీయ విద్య ఉపాధి రంగాలకు దుహదపడుతుందని ఈ బిల్లు చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. బీసీ కుల గణన పూర్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ కు,బీసీ సెల్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొలుపుల రవి,బుర్ర తిరుపతి గౌడ్, దేశ రాజ్ అనిల్,కూన కొమురయ్య,పాకాల పరశురాం,యూత్ ప్రెసిడెంట్ రాపోలు నవీన్, మంగరాపు అనిల్, పెంకర్ల ప్రశాంత్, ముక్కెర అభిలాష్ హరీష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05(పీసీడబ్ల్యూ న్యూస్):** మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణ తదితర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం పరిశీలించారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు కోసం రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ బందోబస్తు, బారికేడ్ల ఏర్పాటుపై పోలీసు అధికారు లతో చర్చించారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం బ్యాలెట్ బాక్స్ లు ఉపయోగించనున్న నేపథ్యంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన బ్యాలెట్ బాక్సులను కలెక్టర్ పరిశీలించారు. శుభ్రం చేసి రంగు వేసిన అనంతరం ప్రతి బాక్స్ ను, లాక్ సిస్టంను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ బ్యాలెట్ బాక్సులకు ఆయిల్‌లూబ్రి కెట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, ఏఓ సుధాకర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన ఎమ్మార్పిఎస్ నాయకులు



**హనుమకొండ, ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టభద్దత కల్పించడంతో పాటు షెడ్యూల్ కులాలను ఏ. బీ. సి కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని ఎమ్మార్పిఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత 30ఏళ్లుగా దండోరా ఉద్యమానికి సహాయ సహకారాలు సహకారాలు అందిస్తూ నేడు వర్గీకరణ అంశం కార్యరూపం దాల్చేందుకు అహర్నిశలు కృషి చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు ముందుకు రాకపోయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి వర్గీకరణకు చట్టభద్దత కల్పించడానికి, ఏ.బీ.సి కేటగిరీలలో రిజర్వేషన్లు అమలు చేయడానికి కార్యాచరణ ప్రకటించడం చాలా సంతోషకరమైన విషమయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కి మాదిగ, మాదిగ ఉప కులాలు రుణ పడి ఉండాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో కుల గణన సంబరాలు చేయాలి: పీసీసీ ఆదేశం



**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామాలలో కుల గణన, వర్గీకరణ సంబరాలు చేయాలని పార్టీ నేతలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశించారు. శాసనసభలో రెండు చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న విషయం మనకు తెలిసిందే. ఎన్నో ఏళ్ళు గా పెండింగ్ లో ఉన్న బిసి కులఘనన ను, ఎస్సీల వర్గీకరణ విషయంలో మన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయి. సమాజంలో రెండు ప్రధాన వర్గాలు బిసిలు, ఎస్సీ లు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కులఘనన, వర్గీకరణ కార్యక్రమాలు కార్యాచరణకు సిద్ధమయ్యాయని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. అన్ని గ్రామాలలో, మండలాలలో, నియోజక వర్గాలలో జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున సంబరాలు చేయాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉప సంఘం చైర్మన్ శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కో చైర్మన్ దామోదర్ రాజా నర్సింహ, సభ్యులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవి కు ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు భారీ ఎత్తున నిర్వహించాలన్నారు. కార్యకర్తలు, నాయకులు, బీసీ, ఎస్సీ వర్గాలు కార్యక్రమాలలో భాగస్వాములు అయ్యేయా ప్రోగ్రామ్ నిర్వహించాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు

# అమెరికా నుంచి భారత్‌కు చేరుకున్న ఫ్లైట్

## - అమృత్‌సర్‌లో దిగిన 205 మంది



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** డాలర్లు సంపాదించేందుకు అగ్రరాజ్యం అమెరికా వెళ్లిన వారికి గట్టి షాక్ తగులుతోంది. డొలాల్డ్ ట్రంప్ అధ్యక్ష భాద్యతలు చేపట్టిన వెంటనే తన మార్క్ పాలన చూపిస్తూ దూసుకెళ్తున్నాడు. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోంది అమెరికా ప్రభుత్వం. యూఎస్ లో అక్రమంగా ఉంటున్న భారతీయులను సైతం వెనక్కి పంపిస్తోంది. ఇప్పటికే కొంత మంది భారతీయులను వెనక్కి పంపింది. 205 మంది భారతీయులను వెనక్కి పంపించింది. టెక్సాస్ నుంచి బయల్దేరిన ఆ విమానం బుధవారం మధ్యాహ్నం అమృత్ సర్ లో ల్యాండ్ అయ్యింది. పంజాబ్ పోలీసుల గట్టి భద్రత మధ్య విమానం శ్రీ గురు రామ్ దాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. 205 మందిని అధికార యంత్రాంగం అదుపులోకి తీసుకుని వారి డాక్యుమెంట్స్ ను తనిఖీ చేసి స్వస్థలాలకు పంపించనున్నారు.

# నోయిడాలో నాలుగు పాఠశాలలకు బాంబు బెదిరింపులు



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని నోయిడాలో గల పలు పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతుంది. ఫిబ్రవరి 5 ఉదయం నాలుగు ప్రైవేట్ స్కూల్స్‌కు ఈ బెదిరింపులు వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యాలు స్టూడెంట్స్ ను బయటకు పంపించి.. నోయిడా పోలీసులకు సమాచారం అందించారు. ఇక, రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, అగ్నిమాపక దళంతో ఆయా పాఠశాలలకు చేరుకుని.. క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అయితే, ఈ సోదాల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ దొరకలేదని తేల్చి చెప్పారు. ఈ బెదిరింపులు అంతా బూటకమని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ బాంబు బెదిరింపుల ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈమెయిల్ ఆధారంగా బెదిరింపులకు పాల్పడిన వారిని కనిపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. అయితే, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్టెప్ బై స్టెప్ స్కూల్, ది హెరిటేజ్ స్కూల్ నోయిడా, జ్ఞానశ్రీ స్కూల్, మయూర్ స్కూల్‌లకు బాంబు బెదిరింపులు రావడంతో తాము వెళ్లి తనిఖీలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ మెయిల్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చినట్లు చెప్పుకొచ్చారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని వెల్లడించారు

# గొర్రెల పెంపకం దారి అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం నాయక్



**ఉరవకొండ ఫిబ్రవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులుగా ఎస్ కె సుబ్రహ్మణ్యం నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు బుధవారం వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండ గ్రామపంచాయతీ నందు ఎన్నికల అధికారి మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావే శం ఏర్పాటు అయినది ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె కేశవ నాయక్ మాజీ అధ్యక్షులు ఎస్.కె దాసు నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఎన్నికల అధికారి మహేష్ మాట్లా డుతూ ప్రభుత్వం ఆదేశం మేరకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని పాలకవర్గం ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా 5కాలని కోరారు ఉపాధ్యక్షులుగా ఎం వెంకటేష్ నాయక్ డైరెక్టర్లుగా ఎస్ కే తులసీదాసు నాయక్ జి వీర నారాయణ స్వామి నాయక్ డి భాను నాయక్ కె గోపాల్ నాయక్ ఎస్ సామా నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఎస్.కె సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ప్రభుత్వం సొసైటీకి కల్పించే సదుపాయాలను త్రికరణ శుద్ధితో ప్రజలకు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్కే కేశవ నాయక్ సుదీర్ఘ కాలం పాటు సొసైటీ అధ్యక్షులుగా కొనసాగి సేవలందించిన ఎస్.కె దాసు నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు వారి ఆశీర్వాదంతో సేవలు చేయుటకు ముందుంటానని పేర్కొన్నారుమాజీ సర్పంచ్ ఎస్ సోమీ బాయ్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ డైరెక్టర్ రమావత్ డక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కొంపముంచుతున్న ఏఐ

**• మాధవన్‌కు అనుష్క ఫోన్**



వాడకం విరివిగా పెరిగిన క్రమంలో ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు నేరగాళ్ల తమ కార్యక్రమాలను చకచకా చేసుకుంటూ పోతున్నారు. మరోవైపు సినీ, క్రికెట్ తారల అభిమానులు కూడా తమకు నచ్చిన విధంగా వీడియోలను క్రియేట్ చేస్తున్నారు. దీంతో సాధారణ ప్రజలే కాదు, బడా సెలబ్రిటీలు కూడా ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేకపోతున్నారు. తాజాగా నటుడు మాధవన్ తనకు ఎదురైనా అనుభవాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. మాధవన్ మాట్లాడుతూ..

'ఏఐ వల్ల నేను కూడా మోసపోయాను. గతంలో సోషల్‌మీడియాలో నేనొక వీడియో చూశాను. ఫుట్‌బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో... మన క్రికెటర్ కోహ్లీని ప్రశంసలతో ముంచెత్తున్న వీడియో అది. కోహ్లీ అంటే తనకెంత ఇష్టమో.. ఆయన నాయకత్వ లక్షణాలను పొగుడుతూ రొనాల్డో మాట్లాడారు. అది నాకెంతో నచ్చింది. వెంటనే దానిని షేర్ చేయాలనిపించి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నా. కొంతసేపటికి అనుష్క శర్మ నుండి నాకు మెసేజ్ వచ్చింది. అది రియల్ వీడియో కాదని.. ఫేక్ అని.. ఏఐతో దానిని సృష్టించారని ఆమె తెలిపింది. ఆ నిమిషం నాకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. టెక్నాలజీ గురించి అవగాహన ఉన్న నేను కూడా ఏఐ వీడియోను గుర్తించలేకపోయాను. కాబట్టి టెక్నాలజీ వల్ల కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అర్థమైంది. సోషల్‌మీడియాలో వచ్చే ఏదైనా సందేశాన్ని షేర్ చేయాలంటే అది నిజమేనా? కాదా? అని చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. అలాగే ఆయన తన సినిమా అనుభవాల గురించి మాట్లాడుతూ.. "మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి. సినిమా షూట్‌లో మొదటి రోజు భయం వేస్తుంది. అలాగే సినిమా విడుదల మొదటి రోజు అలాంటి ఆందోళనే ఉంటుంది. రిలీజ్ రోజు ప్రజల అభిప్రాయాలు బయటకు వస్తాయి. ఆశించిన స్థాయిలో లేకపోతే 'నీ గేమ్ ఓవర్' అని అంటారేమోనని భయపడతాను. ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లుగా కొనసాగతం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతో మంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు. ఆ అభిమానమే నన్ను ఇంకా పరిశ్రమలో కొనసాగేలా చేశాయి. అది లేకపోతే నేను ఎప్పుడో కనుమరుగయ్యేవాడిని" అని చెప్పారు.

# ఒక్క కిస్ కోసం 37 టేక్‌లు




సినిమా కోసం నటీనటులు పడే కష్టం అంతా ఇంతా కాదు. ఎవరికి వారు తమ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలనే తాపత్రయంతో ప్రతి షాక్ కోసం ఎంతో శ్రమిస్తూ ఉంటారు. మూవీ విషయానికి వస్తే యాక్షన్ సీన్స్, సాంగ్స్ ఒక ఎత్తు అయితే.. రొమాంటిక్ సీన్స్ మరో ఎత్తు. ప్రెజెంట్ డేస్ లో రొమాంటిక్ సీన్స్ సినిమాపై ఎంత ఎఫెక్ట్ చూపిస్తాయో అందరికీ తెలిసిన విషయమే. ఇక నటీనటులు కూడా రొమాంటిక్ సీన్స్ విషయాల్లో కొంచెం అప్డేట్ అవుతూనే ఉంటున్నారు. ఒకప్పుడు రొమాన్స్ అంటే పూలు, కొండలు, పక్షులు ఇలా చూపించేవారు. కానీ ఇప్పుడు ముద్దు సీన్లలో కూడా రెచ్చిపోయి నటించేస్తున్నారు. అయితే ఓ యంగ్ స్టార్ హీరో మాత్రం ముద్దు సీన్ కోసం ఏకంగా 37 టేకులు తీసుకోవడం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. అతనే బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్. కార్తీక ఆర్యన్ నటించిన సినిమాల్లో కాంచీ ది అన్‌బ్రేకబుల్ అనే మూవీ ఒకటి. మిష్టి ఈ మూవీలో హీరోయిన్‌గా నటించింది. సుభాష్ ఘాయ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2014లో రిలీజ్ అయ్యింది. దిగ్గజ నటులు మిథున్ చక్రవర్తి, రిషి కపూర్ కూడా ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో కనిపించారు. అయితే ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో అలరించలేకపోయింది. ఇక రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ యంగ్ హీరో ఈ మూవీ విషగేశాల గురించి నోరువిప్పాడు. కాంచీ మూవీ షూటింగ్ లోని ఓ ముద్దు సీన్ కోసం బాగా ఇబ్బందిపడ్డానని కార్తీక ఆర్యన్ చెప్పారు. డైరెక్టర్ ప్యాషనేట్ కిస్ కావాలని చెప్పారట.. కానీ తనకు కిస్ సీన్స్ లో యాక్ట్ చేసిన అనుభవం లేకపోవడంతో ఇబ్బంది ఎదుర్కొన్నానని తెలిపారు. సీన్ విషయంలో డైరెక్టర్ కాంప్రమైజ్ కాకపోవడంతో.. ఆ ముద్దు సీన్ కోసం ఏకంగా 37 టేకులు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ఒకానొక సిచ్యుయేషన్ లో.. డైరెక్టర్ ని ముద్దు ఎలా పెట్టాలో కాస్త చూపిస్తారా అని అడగాలని కూడా అనుకున్నానాన్నారు. Advertisement అంతే కాకుండా కిస్సింగ్ సీన్‌లో మిష్టి కావాలనే తప్పులు చేసి ఉండొచ్చని కార్తీక్ సరదాగా జోక్ చేశారు. ఇక ఇప్పటికే కార్తీక్ ఆర్యన్ నటించిన సోనుకే టిటుకి స్వీటీ, లుకా చుప్పి, భూల్ భులయ్యా 2 లాంటి చిత్రాలు బ్లాక్ బస్టర్ గా నిలిచాయి. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతున్నాడు ఈ యంగ్ హీరో.

## హాలీవుడ్‌లోనూ రచ్చ చేస్తున్న

# పుష్ప-2



'పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్' అనే డైలాగ్‌ని సుకుమార్ ఏ ఉద్దేశంతో రాశాడో కాని అది అక్షరాల నిజమైంది. ఇప్పటి వరకు కేవలం నేషనల్ వైడ్‌గానే 'పుష్ప రాజ్' ర్యాంపేజ్ చూసిన సినీ లోకం, తాజాగా ఇంటర్నేషనల్ వైడ్‌గా పుష్ప విశ్వరూపాన్ని విట్‌నెస్ చేస్తోంది. 3 గంటల 40 నిమిషాల నిడివితో నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన ఈ సినిమాకి విదేశీయలు పట్టం కడుతున్నారు. సోషల్ మీడియాలో రివ్యూలు షేర్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో 'పుష్ప 2' సినిమా ఇండియాతో పాటు మరో ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వరల్డ్ వైడ్ గా 5.8 మిలియన్ల వ్యూస్‌తో అత్యధిక వ్యూస్ సంపాదించుకున్న రెండవ ఆంగ్లేతర సినిమాగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కాగా ట్రేడ్ పండితుల లెక్క ప్రకారం ఈ సినిమా వ్యూస్ మరింతా పెరిగే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. సినిమా టికెట్‌లు ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను చూసి షాక్ అవుతున్న ఫారిన్ ఆడియెన్స్ ఈ సినిమా క్లిప్స్‌ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఎగ్జైట్‌మెంట్ ప్రదర్శిస్తున్నారు. అలాగే కొన్ని మాస్ రివ్యూస్‌ని కూడా పోస్ట్ చేశారు.

## త్వరలో ప్రేక్షకుల ముందుకు

# మంగళవారం-2




గ్లామర్ తార పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్‌లో నటించిన "మంగళవారం" సినిమా 2023లో విడుదలై సక్సెస్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు అజయ్ భూపతి 'మంగళవారం' సినిమాను రూపొందించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం-2కు రంగం సిద్ధం చేశారు మేకర్స్. డైరెక్టర్ అజయ్ భూపతి ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ ని పూర్తి చేశారట. త్వరలోనే పట్టాలెక్కించనున్నారట. అయితే ఈ సినిమా 'మంగళవారం' సినిమాకి సీక్వెల్ కాదట ప్రీక్వెల్ అని తెలుస్తోంది. ఈ సినిమా బజ్ ని దృష్టిలో పెట్టుకొని ఓ బాలీవుడ్ నిర్మాణ సంస్థ కూడా మేకింగ్ లో భాగస్వామ్యం అయ్యిందట.సినిమా థియేటర్లు ఇక మంగళవారం కథ విషయానికొస్తే.. మహాలక్ష్మీపురంలో మంగళవారం రోజు ఇద్దరు ఇద్దరు ప్రాణాలు కోల్పోతూ వుంటారు. అలా పోయినవాళ్ల గురించి ఆ ఊరి గోడ మీద వాళ్ళకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఎవరో రాస్తూ వుంటారు, అందుకే వాళ్ళు ఆత్మహత్య చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు కూడా నమ్ముతూ వుంటారు. కానీ ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఎస్సై (నందితా శ్వేత) మాత్రం అవి ఆత్మ హత్యలు అంటే నమ్మదు, అందుకని వాళ్ళకి పోస్ట్ మార్టం చేయించాలని అంటుంది. కానీ ఆ ఊరి జమీందారు ప్రకాశం జమీందారు ప్రకాశంబాబు (చైతన్య కృష్ణ) పోస్ట్ మార్టంకి ఒప్పుకోడు. రెండో సారి ఇద్దరూ చనిపోయినప్పుడు ఎస్.ఐ ఆ శవాలని పోస్ట్ మార్టంకి పంపిస్తుంది, ఆ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఇదిలా ఉండగా ఆ ఊరి ప్రజలు జట్లు జట్లుగా చీలిపోయి ఎవరు ఇలా గోడమీద రాస్తున్నారు, ఎవరు హత్యలు చేయిస్తున్నారో తెలుసుకుందామని రాత్రిపూట గస్తీ తిరుగుతూ వుంటారు. ఇంతకూ ఆ గోడ మీద రాస్తున్నది ఎవరు? ఎందుకు మంగళవారమే ఆ హత్యలు జరుగుతున్నాయి? ఆ ఊరి నుండి వెలివేయబడిన శైలూ (పాయల్ రాజపుత్) కి ఈ హత్యలకు సంబంధం ఏమైనా ఉందా? జమీందారు దేవుడిని నమ్మడు, కానీ అతని భార్య (దివ్యా పిళ్ళై) ఆ వూర్లో అమ్మవారి జాతరకు అయ్యే ఖర్చు ఇస్తూ ఉంటుంది, ఆమె పాత్ర ఏంటి? శైలు చిన్నప్పటి స్నేహితుడు రవి చనిపోయాడా, బతికున్నాడా? అసలు ఈ మిస్టరీ ఏంటి అనేది 'మంగళవారం' కథ.